ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 278 గురువారం 03-10-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు జీలు : 4 వెల : 5 రూ/..

## ప్రజల భాగస్వామ్యంతోనే
# స్వచ్ఛ భారత్...

**ప్రజలు ఇందులో విరివిగా పాల్గొనాలి**

**స్వచ్ఛభారత్ స్ఫూర్తిని బలోపేతం చేద్దాం**

**విద్యార్థులతో కలసి స్వచ్ఛభారత్‌లో ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ,అక్టోబర్ 2:** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు సైతం పాల్గొనాలని ఈసందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. 'నేను, నా యువ స్నేహితులతో కలిసి స్వచ్ఛత అభియాన్‌లో భాగమయ్యాను. మీరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను. ఈ చొరవ స్వచ్ఛభారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుంది' అని మోదీ తన ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోదీ పిలుపుమేరకు పలువురు రాజకీయ నాయకులు స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డి, రాజీవ్‌రంజన్, ముఖేశ్ మాండవీయతో పాటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ 'స్వచ్ఛ్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం. స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంతమవడానికి కోట్లమంది భారతీయులే కారణమని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ప్రజలు ఎక్కువగా తమంతతాముగా పాల్గొన్నప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని అన్నారు. దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని, కానీ వాటిని చూసి మనమెప్పుడూ పారిపోలేదు. ధైర్యంగా ముందుకు సాగుతున్నాం, వాటిని అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం. వెయ్యి మంది మహాత్మాగాంధీలు, లక్ష మంది నరేంద్రమోదీలు, అన్ని రాష్ట్రల సీఎంలు, ప్రభుత్వాలు వచ్చినా.. స్వచ్ఛ్‌ఇండియా సాకారం కాలేకపోయేది. కానీ కోట్ల మంది భారతీయుల వల్ల అది సాధ్యపడిందని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే కార్యక్రమం ముందుకు సాగుతుందని అన్నారు. స్వచ్ఛభారత్ ఉద్యమం వల్ల సమాజంలో సానుకూలమైన పోటీ వాతావరణం నెలకొందని అంటూ అది స్వచ్ఛ ర్యాంకులను చూస్తే తెలుస్తోంది. ఈ ఉద్యమం కోసం ప్రజలు ఎంత కృషి చేశారో అర్థమవుతోంది. దేశమంతా క్లీన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని స్వాగతించింది. ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. నేడు ఇది సామాన్యుడి ప్రచార కార్యక్రమని మోదీ పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కల సాకారం కావడానికి వెయ్యి మంది మహాత్మా గాంధీలు, లక్ష మంది నరేంద్ర మోదీలు సరిపోరని, ఇది ప్రజా ఉద్యమమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నదని, అంతమాత్రాన మనం వాటి నుంచి దూరంగా పారిపోమని మోదీ స్పష్టంచేశారు. సవాళ్లకు ఎదురొడ్డి నిలిచి, వాటిని అధిగమిస్తామని ఆయన అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ వల్ల ఓ సానుకూల పోటీ దేశంలో నెలకొని ఉన్నదని చెప్పారు. కొందరు ఇప్పటికీ స్వచ్ఛభారత్ ను హేళన చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ వాపోయారు. స్వచ్ఛ భారత్ ప్రభుత్వ కల కాదు? దేశ ప్రజల కల కావాలన్నారు. తనకు పూర్తి విశ్వాసం ఉందని.. అనుకున్నది సాధిస్తామన్నారు. మహిళలకు ఉన్నంత సంస్కారం పురుషులకు లేకుండా పోతుందని.. బహిర్భూమి విషయంలో పురుషుల ప్రవర్తనే దీనికి నిదర్శనమన్నారు. స్వచ్ఛతను సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నారని అన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. స్వచ్ఛతకు ర్యాంకులు కేటాయించడం వల్ల సంస్థలు పోటీ పడి మరీ పరిసరాల పరిశుభ్రత కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. స్వచ్ఛ భారత్ అభియాన్‌ను ప్రారంభించినపుడు చాలా మంది విమర్శించారు. ఇప్పుడు దాని ఫలితాలు ఏంటో స్పష్టంగా కనిపిస్తున్నాయి అని మోదీ అన్నారు. ఈ మిషన్‌లో మీడియా పాత్రను కూడా ఈ సందర్భంగా మోదీ ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ముందు గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో మహాత్మునికి నివాళులర్పించారు.

## మూసీ బాధితులకు అండగా
# బిజెపి పోరాటం

**నేటి నుంచే కార్యాచరణ ఉంటుంది**

**మూసీ బాధితులను పరామర్శించిన కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,అక్టోబర్2:** హైడ్రా, మూసీ కూల్చివేతల విషయంలో బీజేపీ కార్యచరణ గురువారం ప్రకటిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మూసీ సుందరీకరణలో భాగంగా నిర్వాసితులయ్యే బాధితులను ఆదుకునేందుకు తమ పోరాటం ఉంటుందని ఆయన తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో బుధవారం కిషన్ రెడ్డి పర్యటించారు. ఆయన వెంట బిజెపి నేత మురళీధర్ రావు తదితరులు ఉన్నారు. అంబర్‌పేట్, అసెంబ్లీ, ముసారాం బాగ్, అంబేద్కర్ నగర్, తులసి నగర్ మీదుగా కృష్ణానగర్ వరకూ బస్తీలను సందర్శించారు. కేంద్రమంత్రి స్వయంగా వెళ్లి నిర్వాసిత కుటుంబాల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూసీ నిర్వాసితులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎదుట తమ గోడు వెల్లబోసుకున్నారు. ఇళ్లు కోల్పోతే రోడ్డున పడే పరిస్థితి వస్తుందంటూ కిషన్ రెడ్డి ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. సారూ.. మీరే దిక్కంటూ బోరున విలపించారు. ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని, తమను ఇక్కడ్నుంచి పంపించవద్దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో డబ్బులు ఖర్చు చేసి ఇళ్లు కట్టుకున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. తమను ఆదుకునేందుకు ముందుకు రావాలిని కోరారు. అయితే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధితులను ఓదార్చారు. ఇళ్లు కూల్చే పరిస్థితి వస్తే తానే అడ్డుగా నిలబడి కాపాడతానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని, మీ అందరికీ బీజేపీ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. పేదలకు అండగా ఉండటం కోసమే మేము చేపట్టేబోయే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుంది. ఈసారి మేము ఏదీ చెప్పి చేయం. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని కిషన్ రెడ్డి అన్నారు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. ఇళ్ల కూల్చడంతో కేంద్రానికి ఏం సంబంధమో ఆయనే చెప్పాలి. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదు. పరస్పర రాజకీయ విమర్శలు తర్వాత చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం వల్ల వేలాది మంది పేదలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. పేదలకు అండగా ఉండటం కోసం జైలుకు వెళ్లేందుకైనా సిద్ధం. మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది. ఎవరూ భయపడాల్సిన పనిలేదు. మీ కోసం మేము నిలబడతాం. రేపట్నుంచే కొత్త కార్యచరణ అమలు చేయబోతున్నాం. కాంగ్రెస్ బుల్డోజర్లకు అడ్డుగా నిలబడతాం. మీ ఆస్తులకు నష్టం జరగనివ్వం'అని హామీ ఇచ్చారు.

## కొండా సురేఖ వ్యాఖ్యలపై
# మండిపడ్డ ప్రకాశ్ రాజ్

**మా కుటుంబాన్ని వివాదంలోకి సరికాదన్న నాగార్జున**

**బాధ్యతగల పదవిలో ఉండి ఇలా మాట్లాడుతారా అన్న సబిత**

**కొండా సురేఖను కోర్టుకు ఈడుస్తామన్న మహిళా నేతలు**

**మంత్రుల నోళ్లను ఫినాయిల్‌తో కడగాలన్న కెటిఆర్**

**హైదరాబాద్,అక్టోబర్2:** తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తాజాగా చేసిన సంచలన వ్యాఖ్యలపై నటుడు ప్రకాష్ రాజ్ ఘాటుగగా స్పందించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని టార్గెట్ చేస్తూ హీరోయిన్స్ సమంత , రకుల్ ప్రీత్ సింగ్ పేర్లని ప్రస్తావించడంపై ఆయన భగ్గుమన్నారు. మంత్రి సరైన సాక్ష్యాధారాలు లేకుండా హీరోయిన్ల పేర్లు ప్రస్తావించడంపై ఆయన 'ఎక్స్ ఖాతా ద్వారా అసహనం వ్యక్తం చేశారు. ఏంటీ సిగ్గులేని రాజకీయాలు? సినిమాల్లో నటించే ఆడవాళ్ళంటే చిన్న చూపా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కొండా సురేఖ చేసిన షాకింగ్ కామెంట్స్, ఆమె కామెంట్స్‌పై ప్రకాశ్ రాజ్ చేసిన ట్వీట్ వైరల్ అవుతున్నాయి. అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై హీరో అక్కినేని నాగార్జున స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రకటించారు. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలను, మీ ప్రత్యర్థుల్ని విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలను గౌరవించండి. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను అని నాగార్జున అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నిరాధర ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా స్పందించారు. బాధ్యత గల పదవిలో ఉండి బాధ్యతరహితంగా మాట్లాడడం బాధాకరమని ఆమె అన్నారు. ఎక్స్ వేదికగా స్పందించిన సబితా ఇంద్రారెడ్డి.. మీరు చేసిన ఆరోపణ వల్ల కేటీఆర్ గారి అమ్మ, భార్య, బిడ్డ, చెల్లి బాధపడరా? వాళ్లు ఆడబిడ్డలు కారా? ఒక తోటి మహిళగా మీరు ఆలోచించినారా? బాధ్యతగల పదవిలో ఉండి బాధ్యతరహితంగా మాట్లాడటం బాధాకరమని సబిత పేర్కొన్నారు. సురేఖమ్మ, మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకోవడంలో ఉంటుంది. కేటీఆర్ గురించి మీరు మాట్లాడింది ఆక్షేపణీయం. రాజకీయాల్లో వ్యక్తిగత ఆరోపణలు చేయకూడదు, తిరిగి ఆస్కారం ఇవ్వకూడదు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్ల గురించి మాట్లాడాలి.. సమాజానికి ఆదర్శంగా ఉండాలి అని కొండా సురేఖకు సబితా ఇంద్రారెడ్డి సూచించారు. మరోవైపు బిఆర్ఎస్ మహిళా నేతలు సత్యవతి రాథోడ్,మాలోత్ కవితలు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలపై కోర్టుకు ఈడుస్తామని హెచ్చరించారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు తదితర అఘాయిత్యాలపై ఏనాడూ మాట్లాడని మంత్రి కొండా సురేఖ కెటిఆర్‌పై బట్టకాల్చి మీదవేయడం దారుణమని అన్నారు. వెంటనే క్షమాపణలు చెప్పి, వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో సినీ తారల కుటుంబాలను అవమాన పరిచారని అన్నారు. హీరో నాగచైతన్య విడాకులకు కేటీఆరే కారణమని మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ పార్టీ నేత వై సతీశ్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు.

# బిజెపికి ఉద్వాసన పలకండి

**హర్యానా ఎన్నికల ర్యాలీలో ప్రియాంక గాంధీ**



**చండీగఢ్,అక్టోబర్2:** ఈ నెల 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ఉద్వాసన పలకవలసిందిగా ప్రజలకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం విజ్ఞప్తి చేశారు. ఇది దుష్టులు, అన్యాయం, అబద్దాలపై పోరాటం అని ప్రియాంక పేర్కొన్నారు. హర్యానా జులానా నియోజకవర్గంలో తమ పార్టీ అభ్యర్థి, ఒలింపిక్ మల్లయోధురాలు వినేశ్ ఫోగట్ తరఫున ఒక బహిరంగ సభలో ప్రియాంక గాంధీ ప్రసంగించారు. ఉపాధి కల్పన, అగ్నివీర్ మిలిటరీ నియామక పథకం, రైతుల సంక్షేమం తదితర సమస్యలపై రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వంపై ప్రియాంక విరుచుకుపడుతూ, అధికార పార్టీ ప్రతి దశలోను ప్రజలకు 'నయవంచన' చేసిందని ఆరోపించారు. 'కురుక్షేత్ర యుద్ధం, బ్రిటిష్‌వారిపై పోరాటం మాదిరిగా అవకాశం మళ్లీ వచ్చింది. తేడా ఏమీ లేదు' అని ఆమె అన్నారు. 'ఇప్పుడు ఇది అన్యాయం, అసత్యం, దుష్టులపై మీ పోరాటం. మీరు ధీమాగా నిలబడవలసి ఉంటుంది. మీరు ఆత్మావలోకనం చేసుకోవలసి ఉంటుంది, ఏమి జరుగుతోందో చూడవలసి ఉంటుంది' అని ప్రియాంక సూచించారు. మోడీ ప్రభుత్వం కొద్ది మంది పారిశ్రామికవేత్తల ప్రయోజనార్థమే పని చేస్తున్నదని ప్రియాంక ఆరోపిస్తూ, బిజెపి నేతృత్వంలోని కేంద్రం 'సర్వాన్ని అంబానీకి, అదానీకి' ఇచ్చినందున ఉద్యోగావకాశాలు కల్పించలేకపోతోందని విమర్శించారు, 'అన్ని రేవులు, భూమి, పరిశ్రమలు, విమానాశ్రయాలను బడా పారిశ్రామికవేత్తల పరం చేశారు' అని ఆమె అన్నారు. ఇప్పుడు చిన్న వాణిజ్య సంస్థలు, వ్యవసాయ రంగం నుంచి ఉద్యోవకాశాలు సృష్టించలేరని ఆమె పేర్కొన్నారు. 'అది(బిజెపి ప్రభుత్వం) ఉపాధి కల్పన పని చేయజాలదు, ఎందుకంటే దాని విధానాలు దానికి వ్యతిరేకంగా ఉన్నాయి' అని ప్రియాంక ఆరోపించారు.అగ్నిపథ్ పథకం గురించి ప్రియాంక ప్రస్తావిస్తూ, అగ్నివీర్‌లకు ఎటువంటి పింఛనూ లభించదని, వారు నాలుగు సంవత్సరాల సర్వీస్ అనంతరం ఉద్యోగం కోసం మళ్లీ వెతుకులాడవలసి ఉంటుందని అన్నారు. 'మీకు మోడీజీ ఇచ్చింది ఇదే' అని ఆమె అన్నారు. 'కుటుంబ పరిచయ పత్రం' పథకంపై బిజెపి ప్రభుత్వాన్ని ప్రియాంక విమర్శిస్తూ, అది ప్రజలను ఎన్నో ఇబ్బందుల పాల్జేసిందని చెప్పారు. 'మిమ్మల్ని పది సంవత్సరాలు తప్పుదోవ పట్టించారు. పది సంవత్సరాలుగా రైతులు, జవాన్లు, మల్లయోధులు, మహిళలకు జరుగుతున్న అన్యాయాన్ని మీరు చూస్తున్నారు' అని ఆమె అన్నారు. ప్రస్తుతం రద్దు అయిన మూడు వ్యవసాయ చట్టాల గురించి ప్రియాంక ప్రస్తావిస్తూ, రైతాంగానికి అన్యాయం జరిగిందని ఆరోపించారు. 'ఢిల్లీ సరిహద్దుల్లో బైఠాయించిన నిరసనకారులైన రైతులను కలుసుకునేందుకు మోడీ ఐదు నిమిషాల పాటు అయినా బయటకు రాలేకపోయారు' అని ప్రియాంక విమర్శించారు.

## డిసెంబరు 2025 నాటికి
# బందరు పోర్టు నిర్మాణం

**రాజదాని పోర్టుగా బందరు అభివృద్ధి**

**మచిలీపట్నం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం**

**సంక్రాంతి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ పథకం**

**మచిలీపట్నంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న చంద్రబాబు**

**మచిలీపట్నం,అక్టోబర్2:** డిసెంబరు 2025 నాటికి బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మచిలీపట్నం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. పోర్టు పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో పోర్టు పనులను పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. అమరావతికి అనుసంధానంగా ఉండే పోర్టు ఇదేనని, రాజధాని పోర్టుగా దీన్ని అభివృద్ధి చేస్తామన్నారు. 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. మచిలీపట్నంలో నిర్వహించిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం అక్కడకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి



ప్రసంగించారు. గత వైసీపీ పాలకులు పట్టణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని సీఎం ఆరోపించారు. నగరంలో ఎక్కడ చూసినా చెత్తా చెదారం పేరుకుపోయి కనిపిస్తోందని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేర్చారని, కానీ దాని ప్రక్షాళనకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని తొలగించాలంటే కనీసం రెండు, మూడేళ్లు పడుతుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం చేసిన ఈ పనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే అన్ని వ్యవస్థలనూ గాడిలో పెడతామని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..'బందర్ పోర్టు పనులను ఆకస్మిక తనిఖీ చేశాం. 3669 పీపీ మోడల్‌లో 2025 అక్టోబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాల్సి ఉంది.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

### భారీగా అల్పాహార వితరణ






**తొలి సమయం కరీంనగర్, అక్టోబర్ 02**
కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్ ఆధ్వర్యములో మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు నిర్వహించారు. కరీంనగర్లోని స్థానిక గాంధీ చౌరస్తా వద్దగల గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యములో భారీగా 250 మందికి అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు కన్న కృష్ణ, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగు జాడల్లో మనందరం నడవాలని తెలిపారు. దేశ అభ్యున్నతి కోసం మార్గం చూపిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు.ఈ కార్యక్రమములో జిల్లా ఆర్య వైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, కోశాధికారి పడకంటి శ్రీనివాస్, పట్టణ ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్, పట్టణ ఆర్య వైశ్య సంఘం కోశాధికారి సూద్దాల వెంకటేష్, కొంజర్ల శ్రీకాంత్, వైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడు చిదుర సురేష్, పెద్ది విద్యాసాగర్, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు తణుకు సాయికృష్ణ, కన్న సాయి, రాహుల్, పట్టణ మహిళా అధ్యక్షురాలు రావికంటి భాగ్యలక్ష్మి, పబ్బ జ్యోతి, జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మెహర్, ఎలగందుల మునిందర్, అలిమేళ్ల మల్లికార్జున్, శివనాతుని శ్రీనివాస్, తోడుపునూరి రాకేష్ కుమార్, మంచాల సుధాకర్, తోడుపునూరి హరి, నవీన్,తోడుపునూరి దేవిశెట్టి నవీన్ తిరుపతి, పాత నాగభూషణం దేవిశెట్టి నవీన్, పైడ రవి, జిల్లా జగదీష్, ప్రదీప్,అభ్యుదయ సంఘాల అధ్యక్షులు దొంతుల మనోహర్, పైడ శ్రీనివాస్, కొల్లూరి హరిప్రసాద్, పెద్ది శ్రీనివాస్, యాంసాని అశోక్ ,రాధా కృష్ణ వివిధ ఆర్య వైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నల్ల బజారుకు రాయితీ ఉల్లిగడ్డలను తరలించిన సంస్థలపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలి

### నేడు కలెక్టరేటు ముందు ధర్నాలో అందరు పాల్గొనాలి

**తొలి సమయం కరీంనగర్, అక్టోబర్ 02**
నల్ల బజారుకు రాయితీ ఉల్లిగడ్డలను తరలించిన వ్యక్తులు సంస్థలపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని గురువారం రోజున కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం ముందు(దళిత సంక్షేమ సంఘం) ఆధ్వర్యంలో నిరసన, కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకం వంశీ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు నిత్యవసర వస్తువులను రాయితీతో అందించే పతాకంలో భాగంగా. (నా ఫెడ్) ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు గుత్తేదారులకు అప్పగించడం ద్వారా దాదాపు కరీంనగర్ జిల్లాకు సంబంధించిన వందలాది టన్నుల ఉల్లిగడ్డ నల్ల బజారుకు లారీలలో తరలించడం జరుగుతుంది.

తద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం నీరుగార్చి గుత్తే దారు ఉల్లిగడ్డలను బ్లాక్ మార్కెటింగ్ చేయడం ద్వారా పేద ప్రజల నోటిలో మన్ను కొట్టి బకాసుర పద్ధతులను అవలంబిస్తున్నారు.కావున సంబంధిత గుత్తేదారులను ఆ తరలించిన వ్యక్తులను సంస్థలను దానిని విక్రయించిన ఏజెన్సీ పై చర్య తీసుకొని వారి లైసెన్సును రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము

దీన్ని నిరసిస్తూ నేడు కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు కార్యక్రమంలో ప్రజా సంఘాలన్నీ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దీనిపై రాష్ట్ర కేంద్ర సంబంధిత ప్రభుత్వ అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తామని తెలియచేసారు.

# మహిళతో సహ ముగ్గురు దోపిడి దొంగలు అరెస్ట్

### దారుణంగా గాయపర్చి దోపిడి లకు పాల్పడుతున్న ఒక మహిళతో సహ ముగురు నిందితుల అరెస్టు

**తొలి సమయం హన్మకొండ, అక్టోబర్ 02**
జన్ను రాజ్ కుమార్,కట్కూరి యాకుబ్,కట్కూరి రేణుకను అరెస్టు చేసిన పోలీసులు ఈ అరెస్ట్ సంబంధించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ దేవన్నపేట ప్రాంతానికి చెందిన బాధితుడు గడిచిన సెప్టెంబర్ ముప్పై వ తారీకున మధ్యాహ్న సమయంలో దేవన్నపేట కు వెళ్లేందుకు కిరాయి ఆటో కోసం గోపాల్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆగివుండగా నిందితులు ముగ్గురు ఒక్కసారిగా వెనుక నుండి వచ్చి బాధితుడుని తీవ్రంగా కొట్టి గుర్తు తెలియని ఆటోలో పోచమ్మ కుంట శ్మశాన వాటిక వద్దకు తీసుకపోయి అక్కడ బాధితుడుని నిందితులు మరో మారు తీవ్రంగా కొట్టి అతని వద్ద వున్న పదివేల రూపాయలు , ఒక సెల్ ఫోన్ ను దోచుకోవడంతోపాటు బాధితుడి గూగుల్ పే నుండి మరో వెయ్యి రూపాయల నిందితులు తమ ఖాతాలోకి డబ్బులను బదిలీ చేయించుకున్నారు. అనంతరం నిందితులు ముగ్గురు అక్కడి నుండి తప్పించుకునిపోయారు . బాధితుడు హనుమకొండ కొండ పోలీసు స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు నిందితులను గుర్తించిన పోలీసులు మంగళవారం ఉదయం హనుమకొండ బస్ స్టాండ్ లో అరెస్టు చేశారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన హనుమకొండ ఇన్స్ స్పెక్టర్ సతీష్




, ఎస్. ఐ సతీష్ , హెడ్ కానిస్టేబుల్ రాహూఫ్ , కానిస్టేబుల్ గౌస్ పాషా ను ఏసీపీ అభినందించారు

# నల్లానితండ వాసికి ఎంబిబిఎస్‌లో సీటు



**తొలి సమయం సైదాపూర్ అక్టోబర్ 02:**
మండలంలోని నల్లానితండా బాణోతు మమత రమేశ్ ల కూతురు బాణోతు శృతిక కు నీట్ మొదటి విడత కౌన్సెలింగ్ లో కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజి లో ఎంబిబిఎస్ సీటు సాధించింది.శృతిక సైదాపూర్ లోని కేరళ పాఠశాలలో ప్రైమరీ విద్య చదివి,ఐదవ తరగతి నుండి పది వరకు డాక్టర్ పీవీ రంగారావు గురుకుల పాఠశాల వంగరలో చదివగా,ఇంటర్ సిఓయు పెద్దమ్మ గడ్డ హన్మకొండ బీపీసీ లో చదివి 975 మార్కులు సాధించి ప్రథమ క్లాసులో పాసైంది.నీట్ 2024 రాయగా 497 మార్కులు సాధించి అల్ ఇండియా నీట్ ర్యాంకు 213214 సాధించి మొదటి సారి నీట్ పరీక్షలో సీట్ సంపాదించి మండలంలోని పలువురి మన్ననలు పొందుతుంది.అమ్మానాన్నలు వ్యవసాయ కూలీ పని చేసుకుంటూ కష్ట పడి చదివించినందుకు వారి కష్టానికి ప్రతిఫలం ఇవ్వాలని,ఆకలి బాధలు ఎన్ని ఉన్నా చదువు పట్ల ఆసక్తి పెట్టి ఇష్టం తో చదివానాని,మాది నిరుపేద కుటుంబం అని, పేదరికంలో మగ్గుతున్న ఎంతో మంది నిరుపేదలకు వైద్యం అందించాలని లక్ష్యం ఉందని శృతిక తెలిపారు.తల్లి దండ్రులు మమత రమేశ్ లు మాట్లాడుతూ...మాది నిరుపేద కుటుంబం అని,వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ పిల్లను చదివించినట్లు పేదరికం చదువు కు ఎక్కడ ఇబ్బంది అవుతోందని పస్తులుండైన పిల్లను చదివిస్తు న్నామని,తన ఎం బి బి ఎస్ చదువు పూర్తి అయ్యే వరకు ఎన్ని ఖర్చులు ఐతాయోనని కొంత బాధగా ఉందని,ఎన్ని ఇబ్బందులు ఉన్న పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడుతామని కన్నీళ్లు పెట్టుకు న్నారు.ఇంకో కూతురు కూడా నీట్ లో మార్కులు తెచ్చుకుందని తనకు రెండో విడతలో సీటు రావాలని కోరుకుంటు న్నామని,మారుమూల తండాలో చదువుల తల్లులు రాణించడం తండావాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పక్కా సమాచారం సేకరించాలి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**సర్వే బృందాలకు సమాచార సేకరణ పై దృశ్య మాధ్యమం ద్వారా అవగాహన**

**గ్రేటర్ నగర పరిది హనుమకొండ వరంగల్ జిల్లాల్లో రెండేసి వార్డులలో పైలెట్ గా కొనసాగనున్న సర్వే**

**తొలి సమయం వరంగల్, అక్టోబర్ 02**
ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పక్కా సమాచారం సేకరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రజలకు ఫ్యామిలీ డిజిటల్ హెల్త్ కార్డు లు అందజేయనున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా, గ్రామాలు పట్టణాలలో పైలెట్ ప్రాజెక్టుగా ఈ నెల 3వ తేదీ నుండి సర్వే నిర్వహించనున్నారని, ఇందుకోసం బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్లో అధికారులు, సర్వే బృందాలకు ఏర్పాటు చేసిన సమావేశానికి కమిషనర్ హాజరై సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్ సర్వే నిర్వహణ తీరును సిబ్బందికి దృశ్యమాధ్యమం ద్వారా వివరించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ ఈనెల 3 నుండి 7 వరకు బల్దియా పరిధి హనుమకొండ లో 10, 48 వ డివిజన్ లలో వరంగల్ లో 12, 38 డివిజన్ లలో పైలెట్ ప్రతిపాదికన సర్వే నిర్వహించడం జరుగుతుందని ఇందుకోసం అధికారులు సిబ్బందిని సమన్వయం చేస్తూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఇరు జిల్లా లకు జీ డబ్ల్యూ ఎం సి కి చెందిన డిప్యూటీ కమిషనర్ లు సంబంధిత హన్మకొండ, వరంగల్ ఆర్ డి ఓ లు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తూ పర్యవేక్షిస్తారని, ప్రతి బృందానికి సుపరిండెంట్ / సీనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారి టీం లీడర్ గా వ్యవహరిస్తారని, ఇందులో వార్డు అధికారి, బిల్ కలెక్టర్, ఆర్పీలు, సభ్యులుగా ఉంటారని వీరిని ఆర్.ఓ/ సూపర్వైజర్ లు పర్యవేక్షిస్తారని అన్నారు. ప్రతిరోజు 50 కుటుంబాల సమగ్ర సమాచారాన్ని ఆయా బృందాలు సేకరిస్తాయని ఇందుకోసం సంబంధిత డివిజన్ ప్రజలు సహకరించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలకు ఈ డిజిటల్ కార్డుకు ఎలాంటి సంబంధం లేదని, రాష్ట్ర ప్రభుత్వం అందించే యూనిక్ ఐ డి అని అన్నారు. ఫ్యామిలి డిజిటల్ కార్డు ప్రతి కుటుంబానికి వచ్చేలా ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబం వివరాలు



వాస్తవ సమగ్ర సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని, గతం లో ఇంటి యజమాని (పురుషుడు) ప్రామాణికంగా తీసుకొని సర్వేలు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళను యజమానిగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సదరు కుటుంబానికి చెందిన వ్యక్తుల అభిప్రాయం మేరకు మాత్రమే మహిళను యజమానిగా తీసుకొని సమాచారం నమోదు చేయాలని, కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్, ఐటి మేనేజర్ రమేష్, ఆర్ ఓ లు యూసుఫోద్దీన్ శ్రీనివాస్ శహజాది బేగం ఆర్ ఐ లు వార్డు ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయితీకి వీధి దీపాల వితరణ

**10 వేల రూపాయల బల్బులను అందజేసిన బిజెపి కార్యకర్తలు**




**తొలి సమయం, సైదాపూర్, అక్టోబర్ 02**
సైదాపూర్ మండలంలోని ఆకునూర్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు బుధవారం గ్రామపంచాయితీకి 75 వీధి దీపాలను అందజేశారు. 2024లో జరిగిన సాధారణ ఎన్నికలలో భాగంగా ఆకునూరు గ్రామంలోని బూత్ నెంబర్ 188 లో పోలైన 80% ఓట్లలో 50% పైగా ఓట్లు బిజెపికి రావడంతో ఎన్నికల ముందు కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించిన విధంగా బూత్ కార్యకర్తలకు బహుమతిగా 10000/- రూపాయల ప్రోత్సాహకాన్ని అందించారు. అయితే ఆ ప్రోత్సాహకాన్ని గ్రామంలోని బిజెపి కార్యకర్తలు గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేయాలన్న సదుద్దేశంతో గ్రామపంచాయతీకి వీధి దీపాల కోసం 15 వాట్స్ విద్యుత్ బల్బులను గ్రామపంచాయతి ఇంచార్జి కార్యదర్శి కొండల్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలను పలువురు గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యాల రమణారెడ్డి, బిజెపి హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, బూత్ అధ్యక్షులు లక్ష్మణ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఈదులకంటి శశిధర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు బొజ్జ ఉప్పలయ్య, కొల్ల మధు, సీనియర్ కార్యకర్తలు గుర్రాల అశోక్ రెడ్డి, కొల్ల మోహన్ రెడ్డి, కాయిత సహదేవరెడ్డి, నాగిరెడ్డి రాజిరెడ్డి, కొల్ల లింగారెడ్డి, కొల్ల సందీప్ రెడ్డి, ఆవుల శ్రీనివాస్, గంగం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## అధికార, ప్రతిపక్ష పార్టీలు హుందాగా వ్యవహరించాలి

**ప్రజా సమస్యల పరిష్కారం వైపు ఆలోచించి అడుగులు వేయాలి**

**ఒకరిపై ఒకరు విమర్శలు, దాడులు,ట్రోల్స్ చేసుకోవడం సమంజసం కాదు**

**ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మీదింటి శివవీర్**

**తొలి సమయం నారాయణపేట, అక్టోబర్ 02**



రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకుల భాషతీరు రోజురోజుకు దిగజారి ఆవేదనను కల్గిస్తున్నాయని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర ఉపాధ్యక్షులు మీదింటి శివవీర్ అన్నారు. ప్రభుత్వ, ప్రతిపక్ష పార్టీలు ప్రజాసమస్యలను గాలికి వదిలి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ఉనికి కోసం, స్వార్థం కోసం పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. నాయకులంటే హుందాగా ఉండాలని, ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు తరతరాలు స్మరించుకునే విధంగా ప్రజాసేవ చేయాలని అన్నారు. అభివృద్ధి చేయడంలో ఒకరికొకరు పోటీ పడాలని అన్నారు. ఈ మధ్యకాలంలో మహిళ నాయకులు కూడా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం, కొంతమంది మహిళా నాయకులపై ట్రోల్స్ చేయడం బాధ కలిగించే అంశమని అన్నారు. ఇలాంటి పరిణామాలకు ఆయా పార్టీల నాయకత్వాలు ఫుల్ స్టాప్ పెట్టడం అత్యంత అవసరమని అన్నారు. అధికారంలో ఉన్నవారైనా, ప్రతిపక్షంలో ఉన్నవారైనా ఎవరైనా తమ భాష తీరు మార్చుకోవాలని ప్రజలకు ఇంపైన సొంపైన భాషను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. గౌరవమైన స్థానాల్లో ఉండి ప్రజలను అభివృద్ధి, చైతన్యం వైపు కృషి చేయాలని, ఒకరిపై ఒకరు తప్పుడు విమర్శలు చేసుకునే వారిపై ఆయా పార్టీల నాయకత్వాలు కఠినంగా వ్యవహరించాలని ఆయా పార్టీల నాయకత్వాలను కోరారు. ఈ మధ్యకాలంలో అధికార, ప్రతిపక్ష నాయకులు ఒకరి ఇళ్లపై ఒకరు దాడుల పేరిట రాష్ట్రంలో దండయాత్రలను తలపించాయని ఈ సంస్కృతిని కట్టడి చేయాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శివవీర్ విజ్ఞప్తి చేశారు.


## జిల్లా కోర్టు లో మహాత్మా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు



**తొలి సమయం కరీంనగర్, అక్టోబర్ 02**
జాతి పిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను పుర్కరించుకుని జిల్లా కోర్టు ఆవరణలోని లో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పి వి రాజ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ, శాస్త్రి చిత్ర పటాలను పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సీనియర్ న్యాయవాదులు ఆర్ దేవేందర్ రెడ్డి, కుసుంబ కృష్ణ రావు, రాచకొండ ప్రభాకర్, సి హెచ్ ప్రదీప్ కుమార్ రాజ్ లు మాట్లాడుతు మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, ఏ జి పి లు కూర శ్రీనివాస్ రెడ్డి, కల్లెపల్లి లక్ష్మయ్య, సీనియర్ న్యాయవాదులు అంబటి రాజు, కొత్త ప్రకాశ్, రజనీష్, బి మల్లేశం,వడ్లూరి కృష్ణ, కొత్తకొండ శంకర్, పెరుక శ్రీనివాస్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు

**తొలి సమయం హన్మకొండ,అక్టోబర్ 02**
జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపాలన విభాగం భవనం ఆవరణ లో ఏర్పాటు చేసిన కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిధిగా పాల్గొని జాతిపిత చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మాగాంధీకి నివాళులు అర్పించివారిలో డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లు , ఆర్. ఐ లు, ఆర్. ఎస్. ఐ లు పరిపాలన విభాగం అధికారులు, సిబ్బందితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### చుక్కల ఉదయ్ చందర్ మృతి సందర్బంగా

# చాలినంత కాంగ్రెస్ జనసమీకరణ లేదు..

### టౌన్ కాంగ్రెస్ లో మౌలిక మార్పు తో కూడిన నిర్మాణం...?







**తొలి సమయం చీఫ్ బ్యూరో మహబూబాబాద్ అక్టోబర్ 2:** పదేళ్ల బి ఆర్ఎస్ పాలనపై విసుగు చెందిన జనం తమ తమ జెండాలను పక్కకు పెట్టారు. రాష్ట్రంలోనూ నియోజకవర్గంలోనూ బీఆర్ఎస్ ను గద్దె దించడమే లక్ష్యంగా ఓట్ల యుద్ధం చేసిన జనం అటు మానుకోట నియోజకవర్గం, డోర్నకల్ నియోజకవర్గంలోనూ.. 50వేల పైచిలుకు ఓట్లతో విజయ డంకా మ్రోగించి మొత్తం రాష్ట్రంలోనే ఈ రెండు నియోజకవర్గాల ప్రజల రాజకీయ చైతన్యం భళా. అనిపించుకుంది.. కానీ అదే ఊపు అదే జోరును కాంగ్రెస్ పార్టీ నిర్మాణంలోనూ.. ఐక్యతలోనూ,కనపడటం లేదు. అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇద్దరు శాసనసభ్యులు ఒక ప్రభుత్వం సలహా దారు ఉన్న నియోజకవర్గం లో ఇటీవల రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ మృతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు అతని పార్థివ దేహం వద్దకాని, అతని అంతిమయాత్రలో కానీ ఆశా జనకంగా లేకపోవడాన్ని కాంగ్రెస్ పార్టీ పరిగణలోనికి తీసుకోవలసి ఉంటుంది.. ఒక రాష్ట్ర నాయకుని హెూదాలో మరణించిన చుక్కల ఉదయ్ చందర్ పాడే పై ముఖ్యమంత్రి సలహా దారులు, వేం నరేందర్ రెడ్డి తన జేబులోంచి కాంగ్రెస్ జెండాను తీసి కప్పే వరకు స్థానిక నాయకత్వానికి కనీసం సోయలేదు అని ఆరోపణలు ఉన్నాయి . ఒక బీసీ నాయకుడు, నిత్యం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీసు వెంట ఉండేవారుచుక్కల ఉదయ్ చందర్, అయితే కాంగ్రెస్ పార్టీ జనం తో పోలిస్తే ఇతర సిపిఎం సిపిఐ, తెలుగు దేశం, మరియు మృతులు ఉదయ్ చందర్ వ్యక్తిగత అభిమానులు, ఉపాధ్యాయులు, ఇతరేతర కులసంఘాలు, సామాజిక ఉద్యమ సంఘ నాయకులు అంతిమ యాత్ర లో పాల్గొన్నారు, ఆమాత్రం పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు వ్యక్తిగత శ్రద్ధతో వచ్చారే తప్ప కాంగ్రెస్ శ్రేణులను బాధ్యతగా కదిలించిన నాయకుడు మాత్రం కనపడలేదు అని ఆరోపణలు వినపడుతున్నాయి.. ఎన్నికల ముందు మాత్రమే కాంగ్రెస్ హడావుడి చేస్తుంది, కేవలం గెలుపు ఓటమీలకు పరిమితమై కార్యాచరణను నెరవేరుస్తుంది. ఆ తర్వాత ఎవరి దారిని వారు వెళ్ళిపోతారు,కానీ బాధ్యతాయుతమైన నాయకులు, నిర్మాణం మాత్రం శూన్యం అనే విమర్శలు ఉన్నాయి, ఉదయ్ చందర్ అంతిమ యాత్ర కొనసాగింపు సందర్బం కాంగ్రెస్ కార్యకర్తల్లో మహిళల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం. యువజన సంఘాలను కదిలించి మోటేవ్ట్ చేయవలసి ఉండే అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ ఉపయోగించుకోకపోవడం పై సర్వత్ర విమర్శలు కొనసాగుతున్నాయి..విద్యావంతుడు,విజన్ ఉన్న బీసీ నాయకులు , మంచి ఫాలోయింగ్ ఉన్న చుక్కల ఉదయ్ చందర్ మరణం సందర్బన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో మంచి బాండ్ ను ఏర్పాటు చేసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందింది,అనే విమర్శలు కాంగ్రెస్ పార్టీ ఇంటా బయట కొనసాగుతున్నాయి..ముక్యంగా జిల్లా కేంద్రం, టౌన్ కాంగ్రెస్ లో బలమైన, బాధ్యతాయుత నిర్మాణం, నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే బాగుంటుంది అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి, కాంగ్రెస్ పార్టీ గతము, వర్తమానము, భవిష్యత్తును బేరీజు వేసుకుంటూ.. భారత్ జోడో యాత్ర ను స్ఫూర్తిగా కాంగ్రెస్ పార్టీలో ఒక మౌలికమైన మార్పుకు నాంది పలుకుతూ పార్టీలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ మహిళా విభాగాలను ఆక్టివేట్ చెయ్యాలనే సూచనలు, విశ్లేషణలు పరిగణలోకి తీసుకుంటేనే కాంగ్రెస్ పార్టీ కి శ్రీరామరక్ష, లేకుంటే భవిష్యత్ తరాలకు కాంగ్రెస్ ప్రశ్నార్ధకమే అనే అభిప్రాయాలు ఉన్నాయి.

# డీఎస్సీ ఫలితాలలో సత్తా చాటిన మెరుగు శిరీష

### డీఎస్సీ ఫలితాలలో జిల్లా ఆరవ ర్యాంక్

### ఇష్టంతో కష్టపడి చదివి..ఉద్యోగం సాధించించిన శిరీషను అభినందిస్తున్న గ్రామస్తులు

**తొలిసమయం భూపాలపల్లి అక్టోబర్ 2:** నేటి పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం అంటే మాములు విషయం కాదు..కార్పొరేట్ చదువుల ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం సాదించాలంటే ఎంతో ఇష్టంతో కష్టపడి చదివితేనే అది సాధ్యమవుతుంది. వివరాల్లోకి వెళితే సోమవారం ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన మెరుగు శిరీష,6వ ర్యాంక్ సాధించి ప్రభుత్వ ఉద్యోగం పొందింది. మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన మెరుగు కొమురక్క-సమ్మయ్య దంపతులకు నలుగురు కుమార్తెలు..కాగా ఆ దంపతులకు మొదటి సంతానంగా 12 ఫిబ్రవరి 1996న జన్మించిన శిరీష మేనమామ కొడారి శ్రీనివాస్ ప్రోత్బలంతో చిన్నప్పటి నుంచే చదువుపై మక్కువ పెంచుకుంది. అతి సామాన్య కుటుంబ నేపథ్యం కలిగిన యాదవ కుటుంబంలో జన్మించిన శిరీష మొక్కవోని ధైర్యంతో ఇష్టంతో చాలా కష్టపడి చదివింది. 1వ తరగతి నుంచి 6వ తరగతి వరకు వాణి నికేతన్ మొగుళ్ళపల్లిలో, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు కేశవ హైస్కూల్ మొగుళ్ళపల్లిలో, ఇంటర్ కాకతీయ కాలేజీ జమ్మికుంటలో, టిటిసి ఎం ఆర్ రెడ్డి కాలేజీ పరకాలలో, 2017 సంవత్సరంలో టెట్ పూర్తిచేసిన శిరీష 2018లో డీఎస్సీ పరీక్ష వ్రాసినప్పటికీ ఉద్యోగం సాధించలేకపోయింది. 2024లో నిర్వహించిన డీఎస్సీ పరీక్షను రాసి జిల్లాలో 6వ ర్యాంకు సాధించి ప్రభుత్వ ఉద్యోగం పొందింది. అలాగే ఆమె భర్త చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన బోయిని తిరుపతి కూడా డీఎస్సీ పరీక్ష రాసి జిల్లాలో 21 వ ర్యాంకు సాధించి ప్రభుత్వ ఉద్యోగం పొందారు. ఈ సందర్భంగా భార్యాభర్తలు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగం పొందడంతో వారిని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, జిల్లా ప్రజలు, గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉన్నత లక్ష్యంతో..ఎంచుకున్న గమ్యాన్ని చేరాలంటే...ఎంతో శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. పెండ్లి అయినప్పటికీ ఆ దంపతులిద్దరి కఠోర దీక్షను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.



# సీతమ్మ గుణం కలిగిన కొండా సురేఖమ్మపై తప్పుడు ట్రోలింగ్‌లా

### -డ్రగ్స్ కు బానిసైన కేటీఆర్, హరీష్ రావులు మహిళా సమాజానికి క్షమాపణలు చెప్పాలి

### -కాంగ్రెస్ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి

**తొలి సమయం భూపాలపల్లి అక్టోబర్ 2 :** పేద ప్రజల పెన్నిధిగా..వీరత్వంలో రాణి రుద్రమదేవిగా..ధీరత్వంలో ఝాన్సీ రాణిగా..రూపంలో పార్వతి దేవిగా..ఓపికలో భూమాతగా..గుణంలో సీతాదేవిగా..పేద ప్రజల గుండెల్లో కొలువైన ఆరోగ్య దైవం కొండా సురేఖమ్మపై కేటీఆర్, హరీష్ రావుల నేతృత్వంలో పనిచేస్తున్న బీఆర్ఎస్ సోషల్ మీడియా నీచులు తప్పుడు ట్రోలింగ్ లు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేటీఆర్, హరీష్ రావులు చేసిన డ్రగ్స్ దందాతో తెలంగాణ ప్రాంతంలోని యువతీ-యువకులు వారి భావి భారత జీవితాన్ని నాశనం చేసుకున్నారన్నారు. ఎంతోమంది యువతీ యువకులు కలలుగన్న వారి జీవితాన్ని నాశనం చేసుకోవడానికి కేటీఆర్, హరీష్ రావులు రేవ్ పార్టీల పేరుతో ఎంతోమంది మహిళల జీవితాలతో ఆడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే తరహాలో సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉండి..కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సురేఖమ్మను..తన తోబుట్టువుగా భావించి..సహృదయంతో..ఆడబిడ్డ దీవెనల కోసం ఎంపీ రఘునందన్ రావు కొండా సురేఖ అమ్మకు నూలు పోగుల దండా వేస్తే కేటీఆర్, హరీష్ రావుల కనుసన్నల్లో పనిచేసే బీఆర్ఎస్ నీచ కుక్కలు అన్నాచెల్లెళ్ల ఆత్మీయ బంధాన్ని తప్పుడుగా ట్రోల్ చేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ హరీష్ రావులు తక్షణమే తెలంగాణ మహిళా సమాజానికి క్షమాపణలు చెప్పాలని, లేకుంటే మహిళలు, బీసీ సమాజమంతా ఈ దొరగాళ్ల నియంతృత్వాన్ని అడ్డుకునేందుకు అడుగు అడుగున అడ్డుకుంటామని హెచ్చరించారు.



# కాళోజీ వాకర్స్ సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయం

### - ఎన్టీఆర్ స్టేడియం ట్రాక్ నిర్మాణానికి 9:30 లక్షలు మంజూరు - ఎమ్మెల్యే భూక్య మురళినాయక్




**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 2:** కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వరదలు వంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు బాధితులకు తోచిన సాయం చేయడం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం,ఇతర సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రక్తదానం చేయడం అంటే కొన్ని కుటుంబాలకు ప్రాణదానం చేసినట్టేనని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కాకముందు నేను డాక్టర్ గా పని చేశానని రక్తదానం పైన నాకు పూర్తి అవగాహన ఉన్నదని రక్తదానం చేసిన 48 గంటల్లో రక్తము పునరుత్పత్తి అవుతుందని అన్నారు గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ స్టేడియంలో ట్రాక్ నిర్మాణానికి 9:30 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. కాళోజీ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డోలి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో 63 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అసోసియేషన్ తరపున అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ డాక్టర్ నితీష్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి మాధవ పెద్ది వెంకటరెడ్డి చేతుల మీదుగా రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. కాళోజి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్ బుజ్జి వెంకన్న గార్లు అసోసియేషన్ ముఖ్య సలహాదారులు మైస నాగయ్య, మైస శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, గూడూరు నాగేశ్వరరావు, పెద్ది వెంకన్న, మందాటి మధుసూదన్ రావు,పరమేశ్వర్, దేవుడి మధుసూదన్ రెడ్డి, రాచకొండ ఉపేందర్, కోడెం శ్రీనివాస్, వేముల రవీందర్, మోహన్, పగడయ్య, కాసిం, పూజారి వెంకటేశ్వర్లు, మేడ వెంకటేశ్వర్లు, రాచకట్ల రవి, ఆకుల వెంకటేశ్వర్లు, రాజన్న ఆవునూరి రవి,రంగినేని మధుకర్, ఓలం విద్యాసాగర్, మేకల కృష్ణయ్య, నరసింహారావు, పులి దామోదర్, గంధసిరి మురళి, సోమ రవి, బొప్పిడి శ్రీనివాస్ రెడ్డి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# విద్యతో పాటు విద్యార్థుల నైపుణ్యతను వెలికి తీయడానికే మెరుగైన బోధన

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి సమయం కొత్తగూడెం అక్టోబర్ 2:** విద్యతో పాటు విద్యార్థులలో నిమిడీకృతమై ఉన్న క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు అనేక నైపుణ్యతలను వెలికితీయడానికే అత్యున్నతమైన విద్యా బోధనను అందిస్తున్నాము అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. కొత్తగూడెం మండలం పొగుళ్లపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ జార?ండ్ నుండి వర్చువల్ విధానం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అత్యున్నతమైన ప్రమాణాలతో సుమారు 40 కోట్ల వ్యయంతో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కు ఎడ్యుకేషన్ స్కూల్ నిర్మాణం జరిగిందన్నారు. 23 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉన్నారన్నారు, 500 మంది విద్యార్థులపై దృష్టిని సారిస్తూ విద్యతోపాటు సాంస్కృతిక క్రీడా కార్యక్రమాల నైపుణ్యతలను విద్యార్థుల నుండి వెలికి తీయడానికి అత్యున్నత విద్య బోధనలను సమకూరుస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ప్రాజెక్టు డైరెక్టర్ చిత్ర మిశ్రా అదనపు




కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ ఆర్డిఓ అలివేలు, మండల ప్రత్యేక అధికారి సురేష్ జిల్లా పరిషత్ సీఈవో నర్మద ఆర్ సి ఓ హరి సింగ్ ప్రిన్సిపల్ అజిత్ కుమార్ సి తాసిల్దార్ రమాదేవి ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి అహింసే ఆయుధాలుగా మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్రం తెచ్చారు

### మహాత్ముల వర్ధంతి జయంతులను జరుపుకోవడం ద్వారా వారి సేవలను స్మరించుకోవచ్చును శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్

### ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు



**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 2:** శాంతి అహింసే ఆయుధంగా తెల్లవారి తో పోరాటం చేసి మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్రం తెచ్చారని శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్అన్నారు కలెక్టర్ ప్రధాన సమావేశ మందిరంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన మహాత్మా గాంధీ జయంతి వేడుక జరిగింది, మాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో మహాత్మా గాంధీజీ గురించి ఎంత మాట్లాడినా తక్కువే అవుతుందని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో ఆయన చేసిన ఉద్యమాలు వెలకట్టలేనివి అన్నారు కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశానికి అత్యున్నతమైన పేరు ప్రఖ్యాతులు ఉన్నవి అన్నారు గాంధీజీ చూపిన మార్గం మనందరికీ ఆదర్శం అన్నారు ఆయన జీవితము మనకు సందేశ సిద్ధాంతంగా ముందుకు సాగాలని కోరారు. దీనికంటే ముందు మహబూబాబాద్ పట్టణంలోని గాంధీ పార్కులో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు.. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, స్థానిక సంస్థలు రెవెన్యూ,లెనిన్ వత్సల్ టొ ప్పా డేవిడ్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి వైస్ చైర్మన్ మారినేని వెంకన్న జిల్లా అధికారులు, కలెక్టర్ పరిపాలన అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కారం

### 'పోషణ్ మహా-2024' ముగింపు కార్యక్రమంలో మంత్రి

**పెద్దపల్లి,అక్టోబర్2:** అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పోషణ్ మహా-2024' ముగింపు కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా ఐసీడీఎస్ ఆవిర్భా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వేదికపై ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో చిన్నారులకు నిర్వహించిన అన్నప్రాసన, అక్షరాభ్యాసాలలో మంత్రి స్వయంగా అక్షరాలను దిద్దించారు.

# ఉచిత పథకాలపై ప్రజలే నిలదీయాలి !



అధికారం కోసం పాలకులు ప్రజలను ఓటు బ్యాంకుగా చేసుకుని పథక రచన చేస్తున్నారు. ఒకరిని మించి మరొకరు అన్నట్లుగా పథకాలను రూపొందిస్తున్నారు. సంక్షేమం అన్న ముసుగు తగిలించి దేశ, రాష్ట్ర ఖజానాలను గుల్ల చేస్తున్నారు. లక్షల కోట్ల అప్పులు చేస్తున్నారు. ఇలాంటి దుబారా పథకాలను నిలువరించాలి. ప్రజలు కూడా నిలదీయాలి. తమ చేతిక ఇఎముక లేదన్నట్లుగా నగదు జమ చేస్తున్నారు. ఎపిలో అయితే బటన్ నొక్కుడు..నగదు జమచేయడం నిత్యకృత్యంగా మారింది. తెలంగాణలో కూడా గత ప్రభుత్వం దళితబంధు, రైతుబంధు వంటి పథకాలతో బొక్కసాన్ని కొల్లగొట్టింది. అధికారం పోయాక ఇప్పుడు అవే పథకాలు అమలు చేయాలంటూ ప్రజలను రెచ్చగొడుతోంది. ఇది అభివృద్ధి, సంక్షేమం ఎలా అవుతుందో చెప్పలేకపోతున్నారు. ఇలాంటి పథకాలపై ప్రజలే నిలదేసేలా చైతన్యవంతులు కావాలి. ప్రజలు చెమటోడ్చి కట్టిన పన్నుల డబ్బులను ఇలా దుబారా చేయడంపై నిలదేసే రోజులు రావాలి. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటుంటే..పాలకులు అధికారం కోరుకుంటున్నారు. ఎంతకు తెగించి అయినా అధికారం లోకి రావడమే లక్ష్యంగా అనేకానేక ఉచిత పథకాల హామీలను గుప్పిస్తున్నారు. ఆదాయ వ్యయాలను పరిగణనలోకి తీసుకోకుండా చేస్తున్న విన్యాసాలతో దేశ,రాష్ట్రాల ఆర్థిక ముఖచిత్రం మారిపోతోంది. అభివృద్ధి పడకేస్తోంది. నిరుద్యోగం పెరుగుతోంది. వస్తూత్పత్తి పడిపోతోంది. నిరంతరంగా ఏదో ఒక పథకం పేరుతో నగదు బదిలీలు జరుగుతున్నాయి. దీనికి కాంగ్రెస్, బిజెపిలతో పాటు ప్రాంతీయ పార్టీల నేతలంతా బరి తెగిస్తున్నారు. పేదరికం నుంచి ప్రజలను బయటపడేసే ఉద్దేశ్యంతో చేస్తున్న ఆర్భాటాలతో పథకాలన్నీ బూడిదలో పోసిన పన్నీరు అవుతున్నాయి. 75 ఏళ్లు దాటినా ఇంకా పేదల పేరు చెప్పి రాజకీయం చేస్తున్నారు. ఇలా నగదు బదిలీ పథకాలతో బొక్కసం గుల్ల చేస్తున్నారు. కొత్తగా ఉద్యోగాలు ఇవ్వగలిగే స్థితిలో ఉండడం లేదు. ఉపాధి, ఉద్యోగరంగాలను బలోపేతం చేసే చర్యలు చేయడం లేదు. అలాగే ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్నా అందుకు అనుగుణంగా వ్యవసాయాధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసి ఆదుకోవడం లేదు. ఉన్న పరిశ్రమాలను మూసేస్తున్నారు. లాభాల బాటలో ఉన్న సంస్థలను తెగనమ్మే స్తున్నారు. దేశంలో ప్రజలు అన్నమో రామచంద్రా అంటున్నా పట్టించుకోవడం లేదు. రైతుబంధు, ఉచిత విద్యుత్, ఉపాధిహామీ, కిలోరూపాయి బియ్యంలాంటి పథకాలన్నీ దండగమారివే అయినా కొనసాగి స్తున్నారు. గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్న వేళ మార్పునకు నాందీప్రస్తావన కావాలి. పేద ప్రజలకు తాము అధికారం లోకి వస్తే ఉచిత పథకాలతో లబ్దిచేకూరుస్తామని రాజకీయ పార్టీలు, నేతలు, ఎన్నికలవేళ చేస్తున్న వాగ్దానాల పట్ల ప్రజలు అప్రమత్తం కావాలి. ఉచిత వాగ్దానాలు సాధారణ బడ్జెట్‌ను మించి ఉంటున్నా యని, ఇలాంటి జనాకర్షక హామీలు గుప్పించడం తీవ్రమైన అంశమని గుర్తించాలి. గతంలో సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి అభిప్రయామే వెలిబుచ్చింది. ఇకనుంచైనా ఉచిత వాగ్దానాల వర్షం కురిపించే రాజకీయ పక్షాలను, నేతలను నియంత్రించాల్సిన అవసరం ఉంది. డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో నిలదీయాలి. తెలంగాణలో ఆరు గ్యారెంటీల అమలుకు సంబంధించి ప్రభుత్వానికి అవకాశం లేదు. గత ప్రభుత్వం చేసిన అప్పుల నుంచి బయటపడడం ఎలా అన్నదే ప్రస్తుతం ఉన్న సమస్య. ఎన్నికలకు ముందు ప్రజానిధులతో ఉచిత తాయిలాలు ప్రకటిస్తూ, ఉచిత హామీలిస్తున్న పార్టీల ఎన్నికల గుర్తును స్తంభింపజేయాలని, రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని గతంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. అయినా ఎలాంటి చర్యా తీసుకోలేదు. త్వరలో పలు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల ముందు మరోమారు ఈ సమస్య చర్చ కావాలి. ఉచితాలపై ప్రజలే నిలదీయాలి. మనకెందుకు లే అని అనుకుంటే మనలను నిండా ముంచుతారు. అందుకు తెలంగాణలో కెసిఆర్ ఏలుబడే చక్కటి ఉదాహరణ. ఎపిలో జగన్ పాలన కూడా అందుకు ఉదాహరణెలి. రాజకీయ పార్టీలు ఉచిత వాగ్దానాలతో ఓటర్లను ప్రలోభ పెడుతున్న తీరును ప్రజలు చైతన్యవంతులయి ఎక్కడిక్కడ నిలదీయాలి. ఈ ఎన్నికల్లోపే ఇది చేయగలమా? వచ్చే ఎన్నికల వరకైనా చేయగలమా? అన్నది ఆలోచించాలి. ఉచిత హామీలకు అయ్యే ఖర్చు సాధారణ బడ్జెట్‌ను మించిపోతోందని గతంలో సుప్రీం సిజె గా పనిచేసిన జస్టిస్ ఎన్‌వి రమణ చేసిన వ్యాఖ్యలు మననం చేసుకోవాలి. ఓటర్ల నుంచి రాజకీయ లబ్ది పొందటం కోసం అనుసరిస్తున్న జనాకర్షణ విధానాలు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. దీనిపై నిషేధం విధించాల్సి ఉంటుందని కూడా అప్పట్లో ఆయన అభిప్రాయపడ్డారు. ఇది చాలా తీవ్రమైన సమస్య అంటూ...మార్గదర్శకాలను రూపొందించాలని గతంలో ఎన్నికల సంఘానికి సూచించిన విషయాన్ని ప్రస్తావించారు. ఇందుకు అనుగుణంగా ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం కూడా తనకుతాను నియమావళిని నిర్దేశించుకుని రాజకీయ పార్టీలను కట్టడి చేయాల్సి ఉంది. అధికారం కోసం... అధికార వనరులపై పెత్తనం కోసం రాజకీయ పార్టీలు చేస్తున్న విన్యాసాలే ఈ ఉచిత పథకాలుగా చెప్పుకోవాలి. ఎపిలో నిరంతరాయంగగా డబ్బుల పంపిణీ కార్యక్రమం మనకు కళ్లకు కనపడుతోంది. జగన్ తనతాత ముత్తాతలు సంపాదించిన ఆస్తి నుంచి పంచి పెడుతున్నట్లుగా ఎపిలో బొక్కసం ఖాళీ చేస్తున్నారు. కెసిఆర్ కూడా అప్పులతో ఆస్తులు సృష్టించానని చెప్పి తెలంగాణను అప్పుల కుప్పగా తయారు చేశారు. ఈ అప్పులు తేర్చడానికి వేలకోట్లు వడ్డీలకే చెల్లించాల్సి రావడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి నేతలను నమ్మితే మనలను మనం అంగట్లో అమ్ముకోవడం తప్ప మరోటి కాదు. అధికారంలోకి రావడానికి పథకాలు ప్రకటించడం.. అధికారం లోకి వచ్చాక దానిని నిలుపుకోవడానికి నగదు బదిలీ పథకాలు ప్రవేశ పెట్టడం బాగా అలవాటు చేసుకున్నారు. ప్రజలు చెమటోడ్చి పన్నులు కడితే అభివృద్ధి పనులతో సంపదను సృష్టించాల్సిన నేతలు సంపదనలు హారతి కర్పూరంలా హారించి వేస్తున్నారు. మోడీతో సహా కెసిఆర్, జగన్, మమతా బెనర్జీ, కేజ్రీవాల్ లాంటి సిఎంలంతా ఇందుకు అతీతులు కాదు. ఏదో విధంగా అధికారాన్ని కాపాడు కోవాలన్న లక్ష్యంతో చేస్తున్న పథకాల కారణంగా ప్రజలు నష్టపోతున్నారు. విద్య,వైద్యం అందకుండా పోతోంది. రవాణా మార్గాలు నేటికీ అభివృద్ధి జరగడం లేదు. ఎన్నికలు వచ్చినపుడల్లా కొత్తకొత్త ఉచిత పథకాలు వచ్చి చేరుతున్నాయి. ఖర్చుల భారం పెరగ డంతో ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసేస్తున్నారు. అదేమంటే అభివృద్ధికి అప్పులు తప్పవంటున్నారు. దేశవ్యాప్తంగా నడుస్తున్న ఉచిత పథకాల వ్యాప్తిని చక్కదిద్దేందుకు చర్చించాలి. రాజకీయ పార్టీలను నిలదీయాలి. లేకుంటే వారు మనలను అప్పులకు బాధ్యులుగా చేయగల సమర్థులు.

## మసకబారుతున్న సిబిఐ సమర్థత

**కేసులను తేల్చడంలో నిర్లక్ష్యం**

**ఐదేళ్లయినా కొలిక్కిరాని వివేకా హత్యకేసు**

**కడప:** సిబిఐ చేపడుతున్న కేసుల్లో ఎన్ని నిజాలు నిర్ధారణ అయ్యాయో తెలియడం లేదు. ఎన్ని కేసులు బయటకు వచ్చాయో తెలియడం లేదు. ఇటీవలి కాలంలో కొన్ని కేసులు మాత్రం కేవలం బెదిరింపులకే పరిమితం అవుతున్నాయి. లిక్కర్ కేసులో నిజాలు రాబట్టలేకపోయారు. అంతెందుకు ఐదేళ్లయినా వైఎస్ వివేకాను హత్య చేసిన వారెవరో తేల్చలేదు. నిర్ధారించలేదు. సరికదా కేసును కొలిక్కి తీసుకుని రాలేదు. ఈ కేసులో ఆరోపణలు, విచారణలు ఎదుర్కొంటున్న వారంతా అమయకులని సిఎం జగన్,సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వాపోతున్నారు. సొంత చిన్నాన్న హత్యకేసును కొలిక్కి తేవాలన్న దక్షత కూడా లేకుండా పోయింది. నిజానికి అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం సిఐడిని ఉపయోగించి అనేకానేక కేసులను తవ్వుతూ..అనుమానం ఉన్నవారినల్లా బొక్కలో తోస్తోంది. కానీ వివేకానంద రెడ్డి హత్య కేసులో మాత్రం మిన్నకుంటోంది. ఇక్కడే అందరికీ అనుమానాలు వస్తున్నాయి. సొంత చిన్నాన్న హత్య కేసును ఛేదించలేని చేవ చచ్చిన పాలకుడిగా జగన్ ప్రజల ముందు నిలిచాడు. మానాన్నను చంపినవాళ్లను ఇంకెప్పుడు పట్టుకుంటారని దారుణ హత్యకు గురైన వై.ఎస్. వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి అడిగిన సూటి ప్రశ్నకు నేటికీ సమాధానం దొరకలేదు. సోదరుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తనకు న్యాయం జరగడం లేదని స్వయంగా ఆమె ఆవేదన వ్యక్తంచేయడం కూడా జగన్ వైఫల్యాన్ని ఎత్తి చూపింది. ఈ కేసును హైదరాబాద్‌కు బదలాయించిన తరవాతనే కొంత కదలిక వస్తోంది. అయినా సిబిఐ కూడా దీనిని తేల్చలేక పోయింది. వివేకా హత్యను ఎవరో కానీ చాలా తెలివిగా చేశారని అనిపిస్తోంది. ఎవరికీ చిక్కకుండా ఉంటున్న చిక్కడు దొరకడు ఎవడో సిబిఐ కూడా పట్టుకోలేక పోతున్నది. అంటే పక్కా ప్రణాళికతోనే చేశారని అనుకోవాలి. ఆనవాళ్లు లేకుండా..అనుమానాలు రాకుండా...విచారణలో దొరక్కుండా హత్యను చాలా పక్కగా చేశారని అర్థం అవుతోంది. సిబిఐ కూడా ఈ విషయంలో కూపీలాగ లేకపోతున్నది. మరోవైపు సిబిఐ విచారణలో భాగంగా అవినాశ్ రెడ్డిని విచారించడం తో వైసిపి ఎందుకనో ఉలిక్కిపడుతోంది. అవినాశ్ రెడ్డి అమాయకుడని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వాపోతున్నారు. రాజకీయంగా అడ్డు తొలగించుకునేందుకే వివేకాను హత్య చేశారన్న ప్రాథమిక అంచనా అంటూ ప్రచారం సాగుతోంది. ఇది నిజమా కాదా అన్నది సిబిఐ దర్యాప్తులో బట్టబయలు కానుంది. అయితే ఈ మొత్తం వ్యవహారంలో సిఎం జగన్, సజ్జల రామకృష్ణారెడ్డి, అవినాశ్ రెడ్డిలకు మాత్రం కేసును త్వరగా తేల్చి నిందితులను పట్టుకోవాలన్న పట్టుదల ఎక్కడా కానరావడం లేదు. పులివెందులలో తమ బంధువులు కాకుండా బయటి వ్యక్తులు వచ్చి హత్య చేసే అవకాశమే లేదని కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిపై తనకు అనుమానం ఉందని డాక్టర్ సునీత.. గతంలోనే చెప్పారు. వివేకా హత్య జరిగి ఐదేళ్లు గడిచినా ఎటూ తేల్చకపోవడంతో సిబిఐ పనితీరుపైనా అనుమానాలు పెరుగు తున్నాయి. నిజానికి వివేకా పట్ల గౌరవం ఉండివుంటే ఈ కేసులో సిఎం జగన్ సీరియస్‌గానే స్పందించి ఉండేవారు. డాక్టర్ సునీత ప్రశ్నలకు, సందేహాలకు సమాధానం చెప్పవలసి వస్తుందనే మౌనంగా ఉంటున్నారా అన్నది కూడా అర్థం కావడం లేదు. కోడికత్తి కేసు కూడా ఇలాగా నీరుగారి పోతోంది. జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే వివేకా హత్య కేసును ఛేదిస్తారని అంతా భావించారు. కానీ నీరుగార్చే ప్రయత్నాలను ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి చేశారన్న అనుమానాలు కూడా బలపడుతున్నాయి. ఎందుకంటే చంద్రబాబు హయాంలో హత్య కేసును దర్యాప్తు చేయడానికి నియమితులైన అధికారులను జగన్ ముఖ్యమంత్రి అయ్యాక బదిలీ చేశారు. వారిలో కొందరికి పోస్టింగులు కూడా ఇవ్వలేదు. హత్య కేసును నీరుగారుస్తున్నారన్న అనుమానం రావడంతో వివేకా సతీమణి హైకోర్టును ఆశ్రయించారు. తన భర్త హత్య కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని ఆమె న్యాయస్థానాన్ని వేడుకున్నారు. సీబీఐ దర్యాప్తు విషయంలో జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక యూటర్న్ తీసుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ దర్యాప్తు కోసం హైకోర్టులో పిటిషన్ వేసిన జగన్.. ముఖ్యమంత్రి అయ్యాక సీబీఐ దర్యాప్తు అవసరం లేదని ప్రభుత్వం తరఫున అఫిడవిట్ దాఖలు చేయడం జరిగింది. దీంతో కేసును త్వరితగతిన ఛేదిస్తారని అంతా భావించారు. కానీ అలాంటిదేమీ లేకుండా పోయింది. సొంత బాబాయ్‌ని దారుణంగా చంపినవారిని పట్టుకోవడానికి జగన్‌రెడ్డి ఆధీనంలోని పోలీస్ శాఖ ఎందుకు విఫలం అయ్యిందనేదానికి సమాధానం లేదు. అలాగే హత్య ఎవరు చేశారో..ఎందుకు చేశారో పక్కన పెడితే జగన్‌కు ఇందులో ఆసక్తి లేకుండా పోయిందన్నది వాస్తవం. అందువల్ల ఆయన ఈ కేసును పెద్దగా పట్టించుకోవడం లేదు. వైఎస్ షర్మిల కూడా విచారణ జరగాలని కోరుకుంటున్నారు. దోషులు పట్టుబడాల్సి ఉందంటున్నారు. కానీ కుటుంబంలో ఎక్కడా వివేకానంద మర్డర్‌పై సీరియస్‌గా మద్దతు దక్కడం లేదు. ఈ హత్య కేసులో సిబిఐ విచారణ ద్వారా నిజాలు వస్తాయని భావించినా..సిబిఐ కూడా తేల్చలేకపోయింది.

# దేశ హితం కోసమే ఉమ్మడి పౌరస్మృతి !

ఉమ్మడి పౌరస్మృతి అనగానే రాజకీయపార్టీలు, మత ఛాందసవాదులు గొతు చించుకోవడం అలవాటు చేసుకున్నారు. ప్రజలందరి రక్తం ఒక్కటే అంటున్న కమ్యూనిస్టులు సైతం ద్వంద్వ నీతిని అవలంబి స్తున్నారు. దురాచారాలను అణచివేసే క్రమంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ వస్తున్న భారత్‌లో ఉమ్మడి పౌరస్మృతి ఓ ఆవశ్యకతగా గుర్తించాలి. గతంలో ఎన్నో దురాచారాలను మనం రూపు మాపుకున్నాం. బాల్య వివాహాలను రద్దు చేశాం. సతీసహగమనాన్ని రద్దు చేశాం. అలాగే అనేక మార్పులకు ప్రపంచం లోనవు తున్న వేళ ప్రజలకు చట్టం అన్నది ఒకే రకంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి పౌరస్మృతి అంటే మతపరమైన అచారాలు, సంప్రదాయాలకు అతీతంగా భారత భూభాగం పరిధిలో ఉన్న పౌరులందరికీ ఒకే చట్టాన్ని వర్తింపజేయడం.ఈ దేశంలో పెళ్లిళ్లు, విడాకులు, వారసత్వంగా వచ్చే ఆస్తులు, పిల్లలను దత్తత తీసుకోవడం, జీవన భృతి లాంటి విషయాలకు సంబంధించి చట్టాలు అందరికీ ఒకేలా లేవు. పౌరులు ఆచరించే మతం, విశ్వాసాల ఆధారంగా వేర్వేరుగా ఉంది. అయితే మతంతో సంబంధం లేకుండా, లింగ భేదాల్లేకుండా భారత పౌరులందరికీ ఒకే చట్టం వర్తింపజేయడమే యూనిఫాం సివిల్ కోడ్. ఈ డిమాండ్ దేశానికి స్వాతంత్యం÷-ర వచ్చిన నాటి నుంచే ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 కూడా ఇదే చెబుతోంది. దేశ పౌరులకు యూనిఫామ్ సివిల్ కోడ్ తీసుకొచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలంటూ ఆదేశిక సూత్రాల రూపంలో రాజ్యాంగం సూచిస్తోంది. ఇప్పటి వరకు దేశంలో ప్రజాచట్టాలకు భిన్నంగా మతపరమైన చట్టాలున్నాయి. హిందూ వివాహ, వారసత్వ చట్టాలు, షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవుతున్నాయి. అయితే ఉమ్మడి పౌరస్మృతిలో ఎవరికి వాళ్లుగా అమలు చేసుకునే చట్టాలు చెల్లవు. దాంతో చాలా కాలంగా దేశంలో మైనారిటీ అయిన ముస్లింలు యూనిఫావ్ సివిల్ కోడ్‌ని వ్యతిరేకిస్తూ వచ్చారు. ఇప్పుడు మళ్లీ ఉమ్మడి పౌరస్మృతి అంశంపై చర్చ మొదలయ్యింది. 2019లో ట్రిపుల్ తలాక్‌ని నేరంగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. యూనిఫామ్ సివిల్ కోడ్ వచ్చే దాకా దేశంలో లింగ సమానత్వం సాధ్యం కాదనే వాదనలున్నాయి. ఉమ్మడి పౌరస్మృతి వల్ల దేశంలో సమానత్వం లభిస్తుంది. కొత్త సమస్యలు పుట్టుకొస్తాయని చెబుతున్న వారంతా కేవలం ఓటు బ్యాంక్ రాజకీయ ప్రయోజనాలు ఆశించేవారుగానే చూడాలి. పౌరులు తమకు నచ్చిన మతాన్ని స్వీకరించేందుకు, అనుసరించేందుకు, వ్యాప్తి చేసేందుకు వీలుంది. దీనిని ఎవరూ కాదనడం లేదు. చట్టం విషయంలోనే మతాల ఆధారంగా ఉండరాదన్నది ఆకాంక్ష. అయితే భిన్న మతాలు, నమ్మకాలున్న భారత్ లాంటి పెద్ద దేశాల్లో ఉమ్మడి సివిల్ కోడ్స్ ద్వారా అందరినీ ఏకం చేయడమనేది ఎంతో కష్టమైన విషయం అన్న వాదన తెస్తున్నారు కొందరు.

హిందువులైనా, ముస్లింలైనా వాళ్లలో వాళ్లకు అనేక భిన్నమైన నమ్మకాలు, విశ్వాసాలు ఉంటాయి. అవి వేరు..చట్టాలు వేరని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. మిందువుల్లోనూ భిన్న ఆచారాలు, సంప్రదాయాలు పాటించే వాళ్లున్నారు. ముస్లింలలోనూ షరియా చట్టాలను పాటించని వాళ్లున్నారు. బోరా ముస్లింలు ఆస్తుల వారసత్వం విషయంలో హిందువుల చట్టాలను అనుసరిస్తుంటారు. ఆస్తుల వారసత్వం విషయంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చట్టాలున్నాయి. ఇక క్రైస్తవులు మెజారిటీగా ఉండే నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలు తమకంటూ ప్రత్యేకమైన సివిల్ చట్టాలను రూపొందించుకున్నాయి. వాటికి ఆధారం వారి సంప్రదాయాలే గానీ మతం కాదు. గోవాలో 1867 నాటి కామన్ సివిల్ కోడ్ అమల్లో ఉంది. కానీ క్యాథలిక్స్, ఇతర మతస్థులకు భిన్నమైన నియమాలున్నాయి. భారత్‌లో పౌర స్మృతులు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. హిందువుల్లో కొడుకులతో సమానంగా కూతుళ్లకు వారసత్వ ఆస్తిలో వాటా పొందేలా 2005లో చట్టాలను సవరించారు. కానీ దీని కంటే ముందే పలు రాష్ట్రాలు మహిళలకు వారసత్వ ఆస్తిలో వాటా హక్కును కల్పిస్తూ చట్టాలు చేశాయి. ఇలా రాష్ట్రానికో చట్టం, మతానికో చట్టం,ప్రాంతానికో చట్టం ఉండడం వల్ల గందరగోళంగా ఉంది. దీనిని తొలగిస్తే తప్ప దేశంలో ఏకీకరణ సాధ్యం కాదు. ప్రజల్లో ఐక్యత రాదు. ఉమ్మడి పౌరస్మృతి తమ మతంపై, సంస్కృతిపై దాడి అని ముస్లింలు సహా మిగతా మైనారిటీ వర్గాలు చేస్తున్న వాదనలో నిజం లేదు. ఎందకంటే మతం ఆధారంగా చట్టాలు చేస్తూ పోతే ఇప్పటికే దేశం కులాలు, మతాలు, ప్రాంతాలుగా విభజింపబడింది. మతం లాంటి వ్యక్తిగత విషయాల్లో ప్రభుత్వ జోక్యం చేసుకోవాలని ప్రభుత్వం కూడా భావించడం లేదు. గడిచిన 40 ఏళ్లలో భిన్న తీర్పుల్లో భాగంగా దేశ సమైక్యత కోసం యూనిఫామ్ సివిల్ కోడ్ తీసుకు రావాలని సుప్రీం కోర్టు ప్రభుత్వాలకు సూచిస్తూ వచ్చింది. డెబ్బయి అయిదేండ్ల స్వాతంత్య్రంలో ఆర్థిక అసమానతలు అంతరించకపోగా పెరిగాయి. సామాజిక అసమానతలు అలానే ఉన్నాయి! స్త్రీలను ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నారు. వారికి గౌరవం దక్కడం లేదు.

## స్థూలకాయంతో గుండెపై ప్రభావం

**ఆహారపు అలవాట్లు మార్చుకోవాల్సిందే**



**న్యూఢిల్లీ :** స్థూలకాయాన్ని వ్యాధిగా పరిగణించాలి. దీని ప్రభావం గుండెపై ఉంటుంది. గుండెపై కొవ్వు పేరుకుపోవడం వల్ల గుండె పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అటువంటి పరిస్థితిలో స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతారు. గుండె ఆరోగ్యం దెబ్బ తింటే శ్వాస వ్యవస్థ పాడై, శ్వాస పీల్చుకోవడంలో అనేక ఇబ్బందులు పడతారు. గుండె చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వల్ల ధమనుల్లో ఇబ్బందులు ఏర్పడతాయి. స్థూలకాయం వలన శరీరం బరువు పెరగడంతో కీళ్ల నొప్పులతో ఇబ్బందులు పడతారు. బరువులు ఎత్తినప్పుడు కీళ్లలో నొప్పి మొదలవుతుంది. శరీర బరువు మరింత పెరిగితే, అప్పుడు కీళ్ళపై భారం పడుతోంది. కీళ్లు, పాదాల ఆరోగ్యం చెడిపోకుండా మొదటి నుంచి బరువు అదుపులో ఉంచుకోవాలి.శరీర కొవ్వును ఖచ్చితంగా కొలవడం చాలా కష్టం. బాడీ మాస్ ఇండెక్స్ (బి.ఎం.ఐ) ఆరోగ్యకరమైన బరువును నిర్ణయించడానికి ఒక ప్రసిద్ధమైన మార్గం. భారతదేశంలో బి.ఎం.ఐ 23 కంటే ఎక్కువ ఉంటే, అప్పుడు అధిక బరువుగా పరిగణిస్తారు. అయితే బి.ఎం.ఐ స్థాయి 30 కంటే ఎక్కువ ఉంటే అప్పుడు ఆ పరిస్థితిని ఊబకాయం అంటారు. ఈ స్థూలకాయాన్ని తేలికగా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులకు గురవుతారు. వివిధ వ్యాధుల బారినపడే ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరిస్తారు. శరీరంలోని ముఖ్యమైన అవయవాలు కిడ్నీ, కాలేయంలో కొవ్వు పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ఈ కొవ్వు ఒక రకమైన ఒత్తిడిని సృష్టిస్తుంది. ఈ కారణంగా కిడ్నీ, కాలేయం పని తీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ అవయవాలు సరిగా పనిచేయలేవు. కొవ్వు పట్టిన కాలేయానికి తగిన చికిత్స చేయకపోతే కాలేయం విఫలమై ప్రాణాంతక పరిస్థితికి దారి తీస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఊబకాయం ఉన్నవారిలో తక్కువ స్పెర్మ్ ఉత్పత్తి అవుతుంది. పెరిగిన శరీరం. చక్కెర అధికంగా ఉత్పత్తి చేస్తూ మధుమేహం ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే పిల్లల్ని సాధ్యమైనంతవరకు ఆటల వైపు దృష్టి మళ్లించాలి. పెద్దవాళ్లువ్యాయామం అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచిస్తున్నారు.

## వర్షాలతో సీజనల్ వ్యాధుల భయం

**జిల్లాల్లో మలేరియా,డెంగ్యూల ప్రభావం**

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్న వైద్యారోగ్యశాఖ**



**విశాఖపట్టణం:** యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గు న్యా, మెదడువాపు, ఫైలేలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్యారోగ్య శాఖ ఏటా హెచ్చరిస్తూనే ఉంది. ఇందుకు సంబంధించి ఇటీవల ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులతో పాటు, కరోనా నియంత్రణ చర్యలను కూడా ఏకకాలంలో కొనసాగించాలని వైద్య ఆరోగ్యశాఖల అధికారులకు సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబదిత, కీటక సంబందిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలనిఆయా శాఖలను ఆదేశించారు. ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, బౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. మలేరియా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ గుర్తించింది. సమస్యాత్మక ప్రాంతాల జాబితాలో..ఈ నేపథ్యంలోనియంత్రణ చర్యలు చేపట్టాలని ఇప్పటికే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మలేరియా, డెంగ్యూ జ్వరాలతో బాదితులు మరణించినట్లు అధికారికంగా రికార్డు కాకపోయినా ఏజెన్సీలో ఎలాంటి దయాగ్నసిస్ చేయని కేసులే అధికంగా ఉన్నాయంటున్నారు. కాగా వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాలులో ఉండే ఆర్ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీలో మలేరియా వంటి వ్యాధుల నియంత్రణ కోసం ఆదివాసీ గ్రామాల్లో వేల దోమ తెరలను పంపిణీ చేశారు. మారుమూల అటవీ గ్రామాల్లో ప్రతి సీజన్‌లో అంటు వ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉత్పన్నమవుతోంది. అత్యంత సమస్యాత్మక ప్రాంతాలకు సిబ్బంది కనీసం కాలినడకన కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. వర్షాకాలంలో వాగులు, వంకలు దాటుకుంటూ అక్కడి చేరుకోవడం వైద్య సిబ్బందికి కత్తిమీద సాములా మారింది.

## కోతుల బెడదతో ప్రజల ఆందోళన

**వరంగల్:** కోతుల బెడద నివారించేందుకు అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలు పెంచాలని, కోతులను అడవులకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు. కోతులు పట్టేవారిని ప్రోత్సహించి వారికి ఉపాధి కల్పిస్తే గ్రామాల్లో బెడద ఉండదని అంటున్నారు. అలాగే పంటపొలాలకు కూడా నష్టం ఉండదని అంటున్నారు. అయితే కోతులకు అడవుల్లో ఆవాలసాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. వివిధ రకాల పండ్ల మొక్కలను నాటి గ్రామాల్లో కోతులకు ఆవాసం లేకుండా చేయాలి. అడవుల్లో నేరేడు, సీతాఫలం, వెలగ, రేగు, మారేడు వంటి పండ్ల మొక్కలు నాటాలనిని చెప్పారు. ఇదిలావుంటే అడవుల్లో కోతులకు అనుకూల వాతావరణం కల్పించి మొక్కలను పెంచుతున్నామని అధికారులు అంటున్నారు. ఏరియాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు పెంచుతున్నట్లు గతంలో చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అయితే అవేవీ సాధ్యం కాలేదు. ఇదంతా ప్రచారానికి పరిమితం అయ్యింది. ఇప్పటికే అటవీ శాఖ ఆధ్వర్యంలో నర్సరీలు పని చేస్తున్నాయని, అటవీ నర్సరీలు ఉన్న గ్రామ పంచాయతీలు మినహాయించి మిగతా పంచాయతీల్లో నర్సరీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కొక్క నర్సరీకి జనాభా, ఇళ్ల సంఖ్య ఆధారంగా 25 వేల నుంచి లక్ష మొక్కలు పెంపకానికి లక్ష్యాలను నిర్దేశిరచినట్లు వివరించారు. అటవీ శాఖకు 40 లక్షలు, గ్రామ పంచాయితీల నుంచి 98 లక్షలు చొప్పన హరితహారం కార్యక్రమానికి మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల్లో 25 శాతం అటవీ పండ్ల మొక్కల పెంపకాన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.



TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101